ప్రజాశక్తి





సోమవారం 19 డిసెంబరు 2022 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

పోరాటాలకు సన్నద్ధం కావాలి

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పిలుపు
- ఘనంగా కృష్ణాజిల్లా 11వ మహాసభ ప్రారంభం
- భారీ ప్రదర్శనలో ఉత్సాహంగా ముందుకు సాగిన శ్రేణులు

భవిష్యత్తు పోరాటాల కాలమని, కార్మికులు అందుకు సమాయత్తం కావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. కార్మికులు కన్నెర్ర చేస్తే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని స్పష్టంచేశారు. సిఐటియు కృష్ణాజిల్లా 11వ మహాసభ సందర్భంగా ఆదివారం గన్నవరంలో పురవీధుల్లో కార్మికులు కదం తొక్కారు. 11 భారీ అరుణ పతాకాలతో కార్యకర్తలు ముందుకు సాగారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలా టోకుగా కార్పొరేట్లకు విక్రయిస్తుందో తెలిపే నమూనాలను ప్రదర్శించారు. ఈవినూత్న ప్రదర్శనలు ప్రజలకు విశేషంగా ఆకర్షించాయి.

(పూర్తి వివరాలు 5వ పేజీలో)



గన్నవరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు శ్రేణులు, ప్రభుత్వ రంగం సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం టోకుగా విక్రయిస్తున్నట్లుగా నమూనాల ప్రదర్శన (అంతర్‌చిత్రంలో)



సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు వి.ఉమామహేశ్వరరావు, వేదికపై స్వరూపరాణి, రవి, మాదల, కళ్లం, నాగేశ్వరరావు, వెంకట్రావు తదితరులు



ర్యాలీ అగ్రభాగంలో భారీ జెండాలతో మహిళా కార్యకర్తలు

శ్రమ దోపిడీలో 'దీక్షల' కార్మికులు

- 170 మందితోనే పారిశుధ్య పనులు
- కోడ్ చేసిన విధంగా ఇవ్వని కూలి



ప్రజాశక్తి-విజయవాడ : భవానీ దీక్షల విరమణకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించిన రోజువారీ పారిశుధ్య కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. కార్మికుల టెండర్ ప్రక్రియను విఎంసి ఇంజినీరింగ్ విభాగం పూర్తి చేయగా, సదరు కాంట్రాక్టర్‌తో పనిచేయించే బాధ్యతను ప్రజారోగ్య విభాగం అధికారులు తీసుకున్నారు. టెండరు నిబంధనల ప్రకారం ఈనెల 15 నుంచి 19 తేదీ వరకు ఉదయం షిఫ్ట్‌లో 240 మంది, మధ్యాహ్నం షిఫ్ట్‌లో మరో 240 మంది, రాత్రి షిఫ్ట్‌లో 120 మంది చొప్పున మొత్తం 600 మంది కార్మికులను పనిలో పెట్టాల్సి ఉంది. కానీ కేవలం 170 మందిని మాత్రమే తీసుకుని మూడు షిఫ్ట్‌ల్లో పని చేస్తున్నారు. సదరు కాంట్రాక్టర్లు బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన కార్మికులను తీసుకొచ్చి పని చేయిస్తున్నారు. ఒక షిఫ్ట్‌లో పనిచేసిన కార్మికుడితో మరో షిఫ్ట్‌లో పని చేయించకూడదు. కానీ రెండు షిఫ్ట్‌లు పని చేయిస్తున్నట్లు తెలిసింది. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిసింది. అంతేగాక విఎంసి అమలుచేస్తున్న ఎఫ్‌ఆర్‌ఎస్ (ఫేస్ రీడింగ్ సిస్టం)తో కాంట్రాక్టర్లకు మింగుడుపడని పరిస్థితి ఎదురైంది. 600 మందికిగాను 170 మందితోనే పనిచేయించడంతో పారిశుధ్యం పనులు ముందుకు సాగడంలేదు. దీంతో విఎంసి కార్మికులను ఉపయోగిస్తున్నారు. ఒక్కో కార్మికుడికి షిఫ్ట్‌కు రూ.500 కూలి ఇచ్చేలా టెండర్లో కోడ్ చేశారు. కానీ కేవలం రూ.250 మాత్రమే ఇచ్చి మిగిలిన సొమ్మును కాంట్రాక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పంచుకుంటారని గత అనుభవాలు విధితం చేస్తున్నాయి. అంతేగాక కార్మికులకు సరిగా భోజనం, మంచినీటి వసతి కల్పించడంలేదని విమర్శలు వస్తున్నాయి. మూడు పూటలా టిఫిన్, భోజనంతోపాటు తగిన కూలి ఇస్తామని చెప్పి తీసుకొచ్చిన కాంట్రాక్టర్లు తీరా పనిలోకి దిగిన తర్వాత అసలు విషయాన్ని చెబుతుండడంతో చేసేది లేక, ఖర్చులు పెట్టుకొని వెనుదిరిగి వెళ్లలేక కార్మికులు తప్పనిసరి పరిస్థితిలో పనిచేస్తున్నారు. అధికారులు తమకు సంబంధం లేదనే రీతిలో వ్యవహరిస్తున్నారు.

ఉపాధ్యాయ బదిలీలకు 5692 మంది దరఖాస్తు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఉపాధ్యాయ బదిలీల దరఖాస్తు గడువు ఆదివారం ముగిసింది. ఉమ్మడి కష్ణాజిల్లా వ్యాప్తంగా 5692 మంది బదిలీలకు దరఖాస్తు చేశారు. తప్పనిసరి బదిలీలకు 880 మంది, రిక్వెస్ట్ బదిలీలకు 4,012 మంది దరఖాస్తు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తహేరా సుల్తానా తెలిపారు.

పని లేని ప్రతి కార్మికుడికీ ఉపాధి

- ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద ముమ్మరంగా పనులు
- ప్రజాశక్తితో డ్వామా పీడీ జె.సునీత





ప్రజాశక్తి - విజయవాడ : పని లేని ప్రతి కార్మికుడికి పని కల్పించి జీవనోపాధి చూపడంతోపాటు వివిధ అభివృద్ధి పనులు చేపట్టి ప్రణాళికా బద్ధమైన కార్యక్రమంతో ముందుకు సాగుతున్నట్లు నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఎన్‌టిఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) జె.సునీత చెప్పారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా పని కల్పించడం, తద్వారా వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడం వంటి జరుగుతున్నాయన్నారున. కలెక్టర్ ఎస్.డిల్లీరావు పర్యవేక్షణలో తమ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అడిగిన ప్రతి ఒక్కరికీ పని చూపి జాబ్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. చెరువులు పూడిక తీయడం, గ్రామాల్లో అంతర్గత రహదారుల ఏర్పాటు, నర్సరీలు తదితర అభివృద్ధి పనులు కూడా లక్ష్యానికనుగుణంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. డ్వామా ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, కార్మికులకు జాబ్ కార్డుల మంజూరు తదితర అంశాలపై డ్వామా పీడీ జె.సునీత ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న : డ్వామా కార్మికులకు ఇప్పటి వరకు ఎన్ని పని దినాలు కల్పించారు ? పని దినాల కల్పనలో లక్ష్యం ఎంత ?

2022-23 ఆర్థిక సంవత్సరాంతానికి జిల్లాలో 56 లక్షల పని దినాలు కల్పించాల్సి ఉంది. ఇప్పటి వరకు 53 లక్షలకుపైగా పని దినాలు

(మిగతా 6లో)

అపరాస సాగుపై

తుపాను దెబ్బ

- చేతులెత్తేసిన వ్యవసాయ శాఖ
- రాయితీ మినుము విత్తనాల సరఫరా నిల్
- ధర పెంచిన ప్రయివేటు వ్యాపారులు



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మాండూస్ తుపాను రైతులను నట్టేట ముంచింది. తుపాను కారణంగా వరి పంటతోపాటు రెండో పంటగా రబీలో సాగు చేద్దామని వెదజల్లిన మినుము విత్తనాలు వర్షం నీటిలో మురిగిపోయాయి. మినుము మొక్కలు చనిపోయాయి. ప్రకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన రైతులకు అవసరమైన మినుము విత్తనాలు రాయితీపై సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. దీంతో రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. డిమాండ్ పెరిగిందనే కారణంతో వ్యాపారులు విత్తనాల ధరలను పెంచేశారు. కిలో రూ.80 నుంచి రూ.110కి పెంచారు.

జిల్లాలోని 3.25 లక్షల ఎకరాల్లోని వరి మాగాణుల్లో రెండో పంటగా అపరాలు సాగు చేస్తారు. మనుషులతో వరి కోతలు నిర్వహించడానికి మూడు రోజులు ముందుగానూ, యంత్రాలతో నూర్పిడి పూర్తచేసి ట్రాక్టర్‌తో పొలాన్ని దమ్ము చేసిన తర్వాత ఎకరానికి 16 కిలోల విత్తనాలు పొలాల్లో వెదజల్లుతారు. ఈ పద్ధతుల్లోనే మాండూస్ తుపానుకు ముందే లక్ష ఎకరాలకుపైగా అపరాలు విత్తనాలు చల్లారు. వర్షాలకు నీరు నిల్వ ఉన్న 60 వేల ఎకరాల్లో మినుము దెబ్బతింది. ఎకరానికి 16 కిలోల చొప్పున రబీసాగుకు 10 వేల క్వింటాళ్ల మినుము విత్తనాలు అవసరమవుతాయి. అయితే తుపాను నేపథ్యంలో అవి దెబ్బతినడంతో మరో 10 వేల క్వింటాళ్ల విత్తనాలు రెండోసారి కూడా అవసరమయ్యాయి. సాధారణంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వాలు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీపై అపరాలు, మొక్కజొన్న విత్తనాలను వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందిస్తాయి. కానీ ఇప్పుడు అవసరమైన విత్తనాలను సరఫరా చేయడంలో వ్యవసాయశాఖ చేతులేత్తెసింది. దీంతో రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించకతప్పడం లేదు. ఒక్కసారిగా డిమాండ్ అధికమవడంతో అపరాల విత్తనాల ధరలను మార్కెట్లో అమాంతంగా పెంచేశారు. 90 నుంచి 75 రోజుల కాలపరిమితి కలిగి, డెల్టా ప్రాంత వాతావరణ పరిస్థితులు, పల్లాకు తెగులు

(మిగతా 6లో)

ఉచిత మెగా వైద్య శిబిరాలు విజయవంతం

ప్రజాశక్తి-వత్సవాయి

మండలంలోని లింగాల గ్రామంలో జయప్రద ఫౌండేషన్, డాక్టర్ రమేష్ కార్డియాలజీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా గుండె వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, సంబంధించిన వ్యాధిగ్రస్తులను వైద్య పరీక్షలు నిర్వహించిఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రమేష్ కార్డియాలజీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ బి అనూష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముఖ్యంగా ఆహారపు అలవాట్లు, జీవన శైలి మూలంగా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలని సూచించారు. ఈ శిబిరంలో రమేష్ కార్డియాలజీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్లు డాక్టర్ పి పల్లవి, డాక్టర్ వై నరేంద్ర, డాక్టర్ శివ బాలన్ పాల్గొన్నారు.

నందిగామ : నందిగామ పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో కమ్మ సంఘం ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజలు వైద్య శిబిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నందిగామ కమ్మ సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని చెప్పారు. వైసిపి పట్టణ అధ్యక్షులు దొంతి రెడ్డి దేవేందర్ రెడ్డి , కే డి సి సి డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ , పీపీ రంగా, వా న ం దే వ రా వు తదితరులు పాల్గొన్నారు

.భవానీపురం : స్థానిక కబేళా రోడ్డులోని రాము క్వారీవద్ద వున్న తోట కనకమ్మవీధిలోని గ్రేస్ గాస్పెల్ లైట్ మినిస్ట్రీస్ ప్రసిడెంట్ పాస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో ఆదివారం చర్చిలో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కె. సాల్మన్‌రాజు (నూజివీడు), రాజు విజన్‌కేర్ సెంటర్ వారు పాల్గొని పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి కంటి శుక్లములు ఆపరేషన్లను చేయాలని సూచించారు. సుమారు వందమందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డి. రాము, మేరీ రత్నం, మేరీ స్వరూప, ఎం.రాణి, కె.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



వత్సవాయిలో


నందిగామలో

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం : టిడిపి


తిరువూరులో

ప్రజాశక్తి -తిరువూరు

జగన్ పాలనలో అభివధి శూన్యంగా ఉందని, అన్ని వర్గాల ప్రజలు బిక్కుబి క్కుమంటూ బతుగు సాగిస్తున్నారని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్ చార్జ్ శావల దేవదత్తు ఆరోపించారు. ఆపార్టీ పిలుపులో భాగంగా తిరువూ రు నగర పంచాయతీ, మూడవ వార్డు లోని 87వ బూతు పరిధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆదివారం దత్తు ఆపార్టీ నాయకుల తో కలిసి నిర్వహించారు. కాలనీ ఇళ్లు ఇ వ్వటం లేదని, టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం జరిగిన టిడ్కో గహాలను ఇవ్వటంలేదని, మంచి నీళ్ళు రావడం లేదని, డ్రైయినేజీ లేక రోడ్లపైనే మురు గు నీరు ప్రవహిస్తోందని తదితర సమ స్యలతో ప్రజలు తమ ముందు గోడు వెళ్ళబుచ్చారని దేవదత్తు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయ కులు తాళ్లూరి రామారావు, పట్టణ ప్ర ధాన కార్యదర్శి సింధు శ్రీను, నాయ కులు కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, కన్వీ నర్ షేకు దుర్గారావు, షేకు వెంకటేశ్వ ర్లు, తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : మాచర్ల ఘటన రాజ్యాంగేతర శక్తుల అరాచక పాలనకు నిదర్శనమని తెలుగుదేశం రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎం.ఎస్. బేగ్ విమర్శించారు. తెలుగుదేశం పశ్చిమనియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో బేగ్ మాట్లాడుతూ మాచర్లలో వైసిపి ప్రభుత్వ ఏర్పాటు నుండి కవ్వింపు చర్యలు, అల్లర్లు, హత్యలు, దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అక్కడ జరుగుతున్న అరాచకాలను టిడిపి మొదటి నుండీ ఖండిస్తున్నా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి ఒక్క చర్య కూడా చేపట్టలేదని మొన్నటి ఘటన ప్రభుత్వ రాక్షసత్వాన్ని ప్రజలకి మరోసారి తెలియజేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, రాష్ట్ర బీసీ నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ళ తిరుమలేష్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట రాధాకష్ణ, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని షాది ఖానా నందు ఆదివారం జగ్గయ్యపేట రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సభ,కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నేడు ప్రతి సామాన్యుని ఇంట్లో కూడా ఫ్రిడ్జ్, ఏసి తప్పనిసరిగా ఉంచుకుంటున్నారని తెలిపారు. నేడు టెక్నీషియన్స్ అందరూ కలసి కమిటీగా ఏర్పడడం సంతోషంగా ఉందని, అదే విధంగా వారు తెలిపిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకెళ్తానని తెలిపారు. పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, ఎస్టి విభాగం అధ్యక్షులు బద్దు నాయక్, ఎస్సీ విభాగం అధ్యక్షులు గుడిసె పరంధామ, ప్రభుత్వ హాస్పిటల్ అభివద్ధి కమిటీ సభ్యులు అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎద్దుల బల ప్రదర్శన

ప్రజాశక్తి-నందిగామ

నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకల్లో భాగంగా తెదేపా నేతలు, రైతులతో కలసి జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన (బండలాగుడు) పోటీలు పట్టణ శివారు బైపాస్ రోడ్డు తేజ స్కూల్ వద్ద ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఈ పోటీలను మాజీ జడ్పి ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్సీ అమ్మినేని రామకష్ణ ప్రసాద్ ,మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-వత్సవాయి

ప్రపంచంలోనే క్రిస్టమస్ అతి పెద్ద పండుగని స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. వత్సవాయి గ్రామంలోని మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్‌లో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారు నిర్వహించిన మెగా సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ యేసుక్రీస్తు ఆచరించి చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, జడ్పిటిసి యేసుపోగు దేవమని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొలుకపోగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఫ్లావర్స్ రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లావర్స్ రెస్టారెంట్ ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం , నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, స్థానిక వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

దుర్గమ్మను ప్రార్థిస్తూ చండీయాగం

ప్రజాశక్తి - వన్‌టౌన్

లోక కల్యాణార్థం ప్రజలు సుఖసంతోషాలతో వుండేలా చూడాలని దుర్గమ్మని ప్రార్థిస్తూ విజయవాడ బ్రాహ్మణవీధిలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయ ప్రాంగణం (కొత్తగుళ్ళ)లో ఆదివారం చండీయాగం వైభవంగా జరిగింది. జై భవానీ దీక్షాపీఠం (1978) వ్యవస్థాపకులు మద్ది మల్లిఖార్జునరావు గురుభవానీ ఆధ్వర్యంలో జరిగిన చండీయాగం కార్యక్రమం బ్రహ్మశ్రీ మొరిటా శ్రీరామచంద్రమూర్తి గురుభవానీ పర్యవేక్షణలో నిర్వహించారు. చండీ యాగంలో శ్రీ కొండ శింగరకొండ యోగానంద లక్ష్మీనరసింహభస్వామి దేవస్థానంనకు చెందిన శేషభట్టర్ గురూజీ పాల్గొని చండీయాగం విశిష్టతను భవానీ భక్తులకు వివరించారు. మహిళాభక్తులచే శ్రీలలితా సహస్రనామ పారాయణం వైభవంగా జరిగింది. అనంతరం వందలాదిమంది భవానీలకు, భవానీభక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

కమిటీలో ఆశా వర్కర్ ఎన్నిక

ప్రజాశక్తి-చందర్లపాడు

మండలంలోని చింతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విభరింతలపాడు గ్రామ సచివాలయం, ఏటూరు గ్రామ సచివాలయాల పరిధిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ ద్వారా ఆశావర్కర్ను ఎంపిక జరిగింది. డిసెంబరు 8 తేదీన జిల్లా వైద్యాధికారి ఉత్తర్వుల ద్వారా ఆశా కార్యకర్త ఎంపిక విధానం గూర్చి నోటిఫికేషన్ ఇవ్వగా గ్రామ పరిధిలో 9 మంది దరఖాస్తు చేసుకున్నారు. విహెచ్ఎస్ఎన్సి కమిటీ ద్వారా ఆరుకుట్ల రూపవతిని ఆశా వర్కర్ గా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో స్థానిక గ్రామ సర్పంచ్ మామిడివెంకటేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి యం. సైలజ, ఎంపిహెచ్ఎస్ వినీల,ఏఎన్ఎం జివి రమణకుమారి, అంగన్వాడీ కార్యకర్త సి.హెచ్ సుజాత,ఆశా వర్కర్ సరోజినిలు సభ్యులుగా ఉండి ఆమోదించారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండల పరిధిలోని పాతనాగులూరు గ్రామంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి పాతనాగులూరు జట్టు కు రూ. 10116 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుజ్జుల కోటిరెడ్డి అందజేశారు. రెండో బహుమతి నరుకుల్లపాడు జట్టుకు 7116 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతనాగులూరు ఉపసర్పంచ్ మిరియాల బెనర్జీ, వార్డ్ మెంబెర్స్ ,మిక్కిలి ప్రియాంక,కొలుసు సుబ్బారావు,కోలుసు వెంకటేశ్వరరావు, మరియు వైఎస్సార్సీపీ ,నాయకులు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌కు ఎంపిక

ప్రజాశక్తి వత్సవాయి

వత్సవాయి మండలం కన్నె వీడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి చెగుపొంగు అనిల్ కుమార్ రాష్ట్రస్థాయికి బాల్ బ్యాడ్మింటన్ కు ఎంపికయ్యారు. జిల్లాలో అండర్ 17కి 90 మంది బాల్ బ్యాడ్మింటన్ కి క్వాలిఫై అవ్వగా అందులో పది మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఆ పది మంది విద్యార్థుల్లో సెంగుపొంగు అనిల్ కుమార్ ఎంపికయ్యారు. అనిల్‌కుమార్ ఎంపికవ్వడంపట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

హైయర్‌కు ఎనర్జీ ఎఫీషియెంట్ అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎలక్ట్రానిక్స్‌లో అగ్రభాగాన ఉన్న హైయర్ సంస్థకు మోస్ట్ ఎనర్జీ అప్లయెన్స్ అవార్డు లభించినట్లు సంస్థ రీజియన్ ఇన్‌ఛార్జి కె.మధు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంధన శాఖ నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులను 2022 సంవత్సరానికి గాను ఇటీవలే ప్రకటించిందన్నారు. ఇందులో హైయర్ కంపెనీకి ప్రతిష్టాత్మక అవార్డు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. వరుసగా రెండవ సంవత్సరం ఎనర్జీ అప్లయెన్స్ అవార్డు వచ్చినట్లు తెలిపారు. న్యూడిల్లీలో జరిగిన వేడుకలలో అవార్డును శనివారం అందించినట్లు తెలిపారు.

రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి-వీరులపాడు

వీరులపాడు మండలం నుండి జుజ్జూరు గ్రామానికి మండల కేంద్రాన్ని తరలించే విధానాన్ని నిరసిస్తూ పల్లంపల్లి గ్రామ పెద్దలు గ్రామస్తులు స్థానిక వీర్లపాడు మండల కేంద్రం ఎదుట 3వ రోజు కూడా నిరాహార దీక్ష కొనసాగించారు. వీరులపాడు మండలాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

విద్యాకుసుమాలను తీర్చిదిద్దుతోంది

నేడు గన్నవరం వివిఎస్ సెయింట్ జాన్స్ పాఠశాల 53వ వార్షికోత్సవం



ప్రిన్సిపల్ బ్రదర్ సంతోష్‌కుమార్

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరంలోని వివిఎస్ సెయింట్ జాన్స్ హైస్కూల్ 55వ వార్షికోత్సవాన్ని సోమవారంనాడు జరుపుకుంటోంది. మహనీయులు సెయింట్ లూయి డీ మాంట్ ఫోర్ట్ ఉన్నదాన్ని 'నలుగురికి పంచాలి' అనే ఆశయంతో 'ప్రేమ - సేవ' సిద్ధాంతంతో విద్యాకుసుమం మాంట్ ఫోర్ట్ బ్రదర్స్ ఆఫ్ సెయింట్ గాబ్రియల్ ఈ విద్యాసంస్థను ఏర్పాటుచేశారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 32 దేశాల్లో ఈ విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. విప్లవాత్మకంగా విద్యాబోధనతోపాటుగా క్రీడా, సాహిత్య, సామాజికాంశాలు, భావాత్మక నైపుణ్యాభివృద్ధితో పాటు ప్రతి విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వాభివృద్ధికి గన్నవరంలోని వివిఎస్ సెయింట్ జాన్స్ హైస్కూల్ యాజమాన్యం నిరంతరం కృషిచేస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ క్రీడా జట్టులో భారత స్పిన్ మాంత్రికునిగా కీలక ఆటగాడిగా, తక్కువ టెస్టులు ఆడినా అత్యధిక వికెట్లు సొంతంచేసుకున్న తెలుగు క్రీడాకారుడు వెంకటపతిరాజు, బ్యాంకాక్-ఆసియా క్రీడల్లో (1998) వాలీబాల్ జట్టు నాయకత్వం వహించిన రాజేష్, కృష్ణపట్నం పోర్ట్ డైరెక్టర్ శశిధర్, బాహుబలి నిర్మాణ సంస్థ అధిపతి శోభు, కథానాయకుడు ప్రభాస్, మైత్రి మూవీమేకర్స్ అధిపతుల్లో ఒకరైన వై.నవీన్, దుర్గా ఆర్ట్స్ మూవీస్ అధినేత కె.ఎల్. నారాయణ, దర్శకుడు యేలేటి చంద్రశేఖర్, రాజకీయరంగంలో స్థిరపడిన మాగంటి వెంకటేశ్వరరావు (బాబు), ఆసియాలోనే అతిపెద్ద ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రగతి ప్రింటర్స్ అధినేత మహేంద్ర వంటి వారు అక్షరాలు దిద్దింది ఈ పాఠశాలలోనే. అమెరికాలో తెలుగు సంస్థను స్థాపించిన అధినేత లావు అంజయ్య చౌదరి ఈ పాఠశాలలో ఓనమాలు దిద్దారు. గన్నవరం పుర ప్రముఖుల ఆహ్వానం మేరకు విచ్చేసిన మాంట్ ఫోర్టు బ్రదర్స్ ఆఫ్ సెయింట్ గాబ్రియేల్ బ్రదర్స్ చేత 1969లో నెలకొల్పబడి డిసెంబర్ 19కి 53 వసంతాలు పూర్తిచేసుకుంది. రెవ.బ్రదర్. జూలియన్ సారథ్యంలో పూరిపాకలో స్థాపించబడింది. నేడు అత్యాధునిక పక్కా భవనాలతో 35 ఎకరాల క్రీడామైదానాలతో, పచ్చని ప్రకృతి రమణీయకతతో అలరారుతోంది.

రెవ.బ్రదర్.జిమ్మికురియోకోస్‌ల శిక్షణలో రాటుదేలి ఎందరో విద్యార్థులు ఏటేటా రాష్ట్ర, జాతీయ క్విజ్ పోటీల్లో అనేక బహుమతులు పొందుతున్నారు. ప్రస్తుతం రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్‌గా వినూత్నమైన ఆలోచనలతో ఎన్నో ఆధునిక పోకడలకు పునాది వేస్తూ, అందరి మన్ననలను పొందుతున్నారు. విద్యార్థులను అన్నిరంగాల్లో అందెవేసిన చేయిలా నిలుపుతున్నారు. విజయవాడ, పరిసర ప్రాంతాల నుండి 18 బస్సుల్లో విద్యార్థులు తరలి వస్తున్నారు. బాలబాలికలకు ప్రత్యేక వసతి గృహాల నిర్వహణ ఉంది. వివిఎస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల అత్యంత ఆధునిక హంగులతో, పచ్చని ప్రకృతితో విద్యానగరంగా విరాజిల్లుతోంది.

వార్షికోత్సవ సభకు హాజరుకానున్న హోంమంత్రి వనిత

55వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో సోమవారం జరిగే సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం వ్యవహారాలు, జైలు, అగ్నిమాపక సేవలు, విపత్తు నిర్వహణ శాఖా మంత్రి డాక్టర్ తానేటి వనిత, గౌరవ అతిథులుగా గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, ఐఎఫ్ఎస్ (వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శేఖర్ బాబు, ప్రత్యేక అతిథులుగా డాక్టర్ వెంపాటి విశ్వక్రాంత్ కుమార్,(కార్డియలజిస్ట్, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పి.రవి కుమార్ తదితరులు హాజరుకున్నారని ప్రిన్సిపల్ బ్రదర్ సంతోష్‌కుమార్ తెలిపారు.

పంచాయతీరాజ్ మినిస్టీరియల్ కమిటీ ఎన్నికలు

ప్రజాశక్తి - అవనిగడ్డ

ఎపి పంచాయతీరాజ్ మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం అవనిగడ్డ యూనిట్ తాలూకా ఎన్నికలు ఆదివారం అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. తాలూకా యూనిట్ అధ్యక్షులుగా జేఎల్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఆకుల పాండురంగారావు, కార్యదర్శిగా సింహాద్రి మదన్ బాబు, సంయుక్త కార్యదర్శిగా వి.రామారావు, జిల్లా కౌన్సిలర్‌గా వాక శ్రీనివాసరావు, వి.చిట్టిబాబు ఎన్నికయ్యారు.

టిడిపి శ్రేణులపై దాడి అమానుషం

ప్రజాశక్తి - అవనిగడ్డ

మాచర్లలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులపై వైసీపీ గుండాలు దాడి చేయటం అమానుషమని అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ఖండించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాచర్లలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన టిడిపి వారిపై వైసీపీ గుండాలు రాళ్లు కర్రలతో సీసాలతో దాడులు చేయటం ఘోరమైన చర్య అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, బచ్చు రఘునాథ్, బర్మా శ్రీనివాసరావు, యలవర్తి చిన్న, పుల్లగోరు రాజేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** వైసిపి ప్రభుత్వం మైనార్టీలకు రావాల్సిన నిధులను నిలిపేసిందని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా విమర్శించారు. పమిడిముక్కల మండలం పత్తేలంకలో టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మాచర్లలో టిడిపి శ్రేణులపై వైసిపి వారు దారుణంగా ప్రవర్తించారని విమర్శించారు. అనంతరం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. జక్కా శ్రీనివాసరావు, లింగమనేని బాబూరావు, ఆరేపల్లి మాణిక్యాలరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షరీఫ్, షేక్ మస్తాన్ వలి, సయ్యద్ అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

నేడు హుండీ లెక్కింపు

ప్రజా శక్తి మోపిదేవి.

మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం ఉదయం 8 గంటలనుండి నిర్వహిస్తారని చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాలసహాయ కమిషనర్ ఎన్ సూర్య చక్రధర్ రావు తెలిపారు. హుండీ లెక్కింపు కారణంగా శ్రీ స్వామివారి నిత్య శాంతి కళ్యాణం ఉదయం ఏడు గంటల నుండి నిర్వహిస్తారని సహా కమిషనర్ తెలిపారు తెలిపారు.

వైసిపి పాలనలో పెరిగిన దాడులు : కాగిత



కరపత్రాలు పంపిణీచేస్తున్న కాగిత కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-బంటుమిల్లి

వైసిపి ప్రభుత్వ పాలనలో తమ పార్టీ నాయకులపై దాడులు పెరిగాయని టిడిపి పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాగిత కృష్ణప్రసాద్ విమర్శించారు. టిడిపి బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బంటుమిల్లి మండలంలోని మనిమేశ్వరం గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం ఆదివారం జరిగింది. వైసిపి ప్రభుత్వ తీరును కాగిత కృష్ణప్రసాద్ తీవ్రంగా వి వ ు ర్శి ం చా ర ు . చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. పల్నాడులో జరిగిన ఘటనకు వైసిపి నేతలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బంటుమిల్లి మండల అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు వంక వెంకటేశ్వరరావు, పులగం నాగమల్లేశ్వరరావు, నాగరాజు, నియోజక వర్గ నాయకులు సన్నాల ప్రసాద్,పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కాగిత రవి, ఎస్‌సి విభాగం నాయకులు బోగయ్య, కాగిత నెహ్రూ, ఏకుల రామకృష్ణ, కట్టా జయ స్వామి, వెంకన్న, కొండా, ప్రవీణ్, యూత్ నాయకులు ఐటీడిపి నాని, మాజీ డిసి చైర్మన్ బడుగు వెంకటేశ్వరరావు, సింగం సెట్టి శ్రీను, మధు, మనిమేస్వరం చిన్న, వాసు, తెనాలి సుధాకర్ పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న ఆళ్లకృష్ణారెడ్డి తదితరులు

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రజాశక్తి-చల్లపల్లి

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు పేర్కొన్నారు. పురిటిగడ్డలోని సీఎస్ఐ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా సురేష్ బాబు మాట్లాడారు. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండూరు సురేష్ కుమార్ సమకూర్చిన దుప్పట్లను, బహుమతులను వృద్ధులు, చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు గూడపాటి దైవ కృపావరం, నవరత్నం, మేడేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల క్రీస్తు పాటలతో కూడిన నత్యాలు పలువురుని అలరించాయి.



దుస్తులు పంపిణీచేస్తున్న దేవరపల్లి సురేష్‌బాబు

దాతల సహకారం అభినందనీయం : దుట్టా

హనుమాన్ జంక్షన్ : ప్రజలకు అవసరమైన వైద్య సేవలందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని వైసీపీ సీనియర్ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. హనుమాన్‌జంక్షన్‌లోని శుభకృష్ణ ఎన్ క్లేవ్ ప్రాంగణంలో హెచ్ డిఎఫ్‌సీ బ్యాంక్ వద్ద ఆదివారం ఏసీటీ ఫైబర్ నెట్ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ దుట్టా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ఏసీటీ ఫైబర్ నెట్ ఏలూరు మేనేజర్ సూరిశెట్టి సాగర్ కుమార్‌ను అభినందించారు. ఈ శిబిరంలో డాక్టర్ దుట్టా సీతాకుమారి, డాక్టర్ జి.చందన, డాక్టర్ బి.ప్రదీప్, డాక్టర్ దుట్టా సీతా కుమారి, దుట్టా మాధవీ, జెవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. 366 మందికి వైద్య సేవలు అందించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకరి డయాగ్నోస్టిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా బీపీ, రక్త పరీక్షలు, కంటి పరీక్షలను నిర్వహించారు.



'మమతల పందిరి' రక్తదాన శిబిరం

హనుమాన్ జంక్షన్ : బాపులపాడు మండలం వీరవల్లి వాణీ విద్యానికేతన్ స్కూల్ వద్ద మమతల పందిరి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తపన ఫౌండేషన్ సీతారామాంజనేయ చౌదరి, జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్, శ్రవంతి చారిటబుల్ ట్రస్టు అధినేత వీరమాచినేని సత్యప్రసాద్,శ్రీదేవి దంతులు, నందిగం ం వి క ్ ు వ ా ం హాజరయ్యారు. వీరవల్లి మాజీ సర్పంచ్ నందమూరి కృష్ణప్రసాద్ సభకు అధ్యక్షత వహించి మమతల పందిరి గ్రూపు చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించారు. వీరవల్లి గ్రామానికి చెందిన లంక రమేష్ ప్రారంభించిన మమతలపందిరి గ్రూప్‌లో 3,300 మంది సభ్యులు ఉన్నారన్నారు. 14 నెలలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని తపన ఫౌండేషన్ అధినేత తారామాంజనేయులు చౌదరి తెలిపారు. జనసేన నాయకులు చలమల శెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ అనాథలు, పేదలకు అన్న, వస్త్ర, విద్యాదానం చేస్తున్న లంక రమేష్‌ని అదర్శంగా తీసుకుని అందరూ ముందుకు సాగాలన్నారు. మమతల పందిరి మరిన్ని సేవలందించాలని సేవా మూర్తి డాక్టర్ రమేష్ తన వంతు సాయంగా రూ.లక్ష విలువచేసే ఫ్రీజర్ బాక్స్ అందిస్తానని ప్రకటించారు. డాక్టర్ యనమదల రమేష్, నందమూరి కృష్ణ ప్రసాద్, నందిగం రవికుమార్, గారపాటి తపన చౌదరి, వడిల్లి లక్ష్మి, మొవ్వా వెంకటేశ్వరరావు, బొర్రా శాంతి, కడియాల విజయలక్ష్మి, జాస్తి భూపతిరావు, లంకిశెట్టి నీరజ, వడ్డి వాసవి, కంపసాటి కొండలరావు, కలపాల నాని తదితరులు పాల్గొన్నారు.



మోపిదేవి ఆలయంలో రద్దీ

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో కిక్కిరిసింది. ఆదివారం ఉదయం 6 గంటల నుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి క్యూ లైన్లలో నిలబడి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీ స్వామివారి నాగ పుట్టలో పాలు పోసి,స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకంలు నిర్వహించారు. తలనీలాలు, పాల పొంగళ్ళు, వడుగులు, చెవి పోగులు, అన్నప్రాసన లు, అక్షరాభ్యాసం తదితర మొక్కుబడులను తీర్చుకున్నారు. చల్లపల్లి స్టేట్ దేవాలయాల సహాయ కమిషనర్ ఎన్.సూర్య చక్రధరరావు పర్యవేక్షణలో ఆలయ సూపరింటెండెంట్ బి.సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది సదుపాయాలను కల్పించారు. శ్రీ స్వామి వారి శాంతి కళ్యాణం ఆలయ వేద పండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి నిత్య అన్నదానం మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు యధావిధిగా కొనసాగించారు.



ఆర్చరీ క్రీడాకారిణి సురేఖకు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతి సురేఖకు డిప్యూటీ కలెక్టర్‌గా స్పోర్ట్స్ కోటాలో పదోన్నతి లభించడంలో నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్ర మంలో పలువురు అభినందించారు. ఇందులో భాగంగానే కృష్ణాజిల్లా మాజీ కలెక్టర్ వి.లక్ష్మీకాంతం జ్యోతిసురేఖను సత్కరించారు. క్రీడల్లో మరినికన పతకాలు సాధించి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

రిజిడ్ బ్రాంకోస్కోపిపై వైద్య సదస్సు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అనేది ఔషధ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని మణిపాల్ హాస్పటల్ పల్మనాలజిస్టు డాక్టర్ ఉదయ్ కిరణ్ అన్నారు. ఎం.జి.రోడ్డులోని ఫార్చ్యూన్ మురళీ హోటల్ నందు మణిపాల్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో రిజిడ్ బ్రాంకోస్కోపి అనే అంశంపై వైద్య సదస్సు ఆదివారం ఉదయం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊపిరితిత్తులు, శ్వాసనాళాల ప్రాణాంతక, నాన్ మాలిగ్నెంట్ రుగ్మతలను నిర్థారించడానికి చికిత్స చేయడానికి అత్యంత అధునాతనమైన మినిమల్లీ ఇన్వాసివ్ విధానాలను అందిస్తుందన్నారు. ఇటువంటి వైద్య విధానాలపై వైదులకు నిరంతరం అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే మణిపాల్ హాస్పటల్స్ ఈవైద్య సదస్సును నిర్వహించినట్లు తెలిపారు. ఈసదస్సులో మణిపాల్ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి, డాక్టర్ లోకేష్ గుప్తతో పాటు పలువురు పల్మనాలజిస్టులు, యువ వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

రసవత్తరంగా క్రీడా పోటీలు

ఆచార్య నాగార్జునా వర్సిటీలో జాతీయ గురుకులాల పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ క్రీడల్లో భాగంగా కొన్ని క్రీడలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోనూ నిర్వహిస్తున్నారు. 22వ తేదీ వరకూ నిర్వహించే ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఆర్చరీ, కబడ్డీ, అథ్లెటిక్స్, చెస్, హ్యాండ్‌బాల్, ఖోఖో షూటింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, యోగా పోటీల్లో గిరిజన బాలబాలికలు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ఆదివారం నిర్వహించిన ఖోఖో, కబడ్డీ పోటీల్లో వివిధ రాష్ట్రాల జట్లు తలపడ్డాయి. ఖోఖో బాలుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ - తెలంగాణల జట్లు పోటీ పడగా తెలంగాణ జట్టు 9 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. జార్ఖండ్ - రాజస్థాన్ జట్ల మధ్య ఉత్కంఠగా సాగిన హోరాహోరీ మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు ఒక్క పాయింట్ తేడాతో విజయాన్ని దక్కించుకుంది. మహారాష్ట్ర - కర్ణాటక మధ్య మ్యాచ్‌లో మహారాష్ట్ర 4 పాయింట్లతో గెలుపొందగా, మధ్యప్రదేశ్ - త్రిపుర మ్యాచ్‌లో 12 పాయింట్ల తేడాతో మధ్యప్రదేశ్ సునాయాస విజయాన్ని దక్కించుకుంది.

ఖోఖో బాలుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ - తెలంగాణల జట్లు పోటీ పడగా తెలంగాణ జట్టు 9 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. జార్ఖండ్ - రాజస్థాన్ జట్ల మధ్య ఉత్కంఠగా సాగిన హోరాహోరీ మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు ఒక్క పాయింట్ తేడాతో విజయాన్ని దక్కించుకుంది. మహారాష్ట్ర - కర్ణాటక మధ్య మ్యాచ్‌లో మహారాష్ట్ర 4 పాయింట్లతో గెలుపొందగా, మధ్యప్రదేశ్ - త్రిపుర మ్యాచ్‌లో 12 పాయింట్ల తేడాతో మధ్యప్రదేశ్ సునాయాస విజయాన్ని దక్కించుకుంది.

ఖోఖో బాలికల విభాగంలో తెలంగాణ - కర్ణాటకల మధ్య రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో రెండు పాయింట్ల తేడాతో తెలంగాణ జట్టు విజేతగా నిలవగా, ఉత్తర్‌ప్రదేశ్ - జార్ఖండ్ మ్యాచ్‌లో నాలుగు పాయింట్ల తేడాతో ఉత్తర్‌ప్రదేశ్ గెలుపొందింది. త్రిపుర - ఒడిస్సా మధ్య ఆసక్తికర పోరులో ఒడిస్సా మూడు పాయింట్లతో విజయం సాధించగా గుజరాత్ - ఛత్తీస్‌గఢ్ మ్యాచ్‌లో 4 పాయింట్ల తేడాతో ఛత్తీస్‌గఢ్ విజయాన్ని దక్కించు కుంది. ఆంధ్రప్రదేశ్ - మధ్యప్రదేశ్ మధ్య ఆసక్తికర పోరులో మూడు పాయింట్ల తేడాతో ఆంధ్రప్రదేశ్ విజయాన్ని సొంతం చేసు కుంది. హిమాచల్‌ప్రదేశ్ - మహారాష్ట్ర మధ్య పోటీలో 14 పాయింట్ల తేడాతో మహారాష్ట్ర అలవోగ విజయాన్ని నమోదు చేసింది.

పోటెత్తిన భవానీలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గమ్మ అమ్మవారి భవానీ దీక్షా విరమణ మహోత్సవాలు నాల్గవ రోజు ఆదివారం భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తారు. ఈనెల 15 తేదీ గురువారం నుండి 19వ తేదీ వరకూ (ఐదు రోజుల పాటు) అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న భవానీ దీక్షల విరమణ నాల్గవరోజు ఆదివారం కావటంతో సుమారు లక్ష మందికి పైగా భవానీలు విజయవాడ నగరానికి చేరుకుని గిరిప్రదక్షిణ అనంతరం దుర్గమ్మను తెల్లవారుజాము 3 గంటల నుంచే అమ్మవారిని దర్శించుకుని హోమగుండంలో మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు భక్తుల కోసం అన్న ప్రసాద ప్యాకెట్లను పంపిణీ చేశారు. కనకదుర్గా నగర్‌లో పది లడ్డూ కౌంటర్ల ద్వారా ప్రసాదాల అమ్మకం నిర్వహించటంతో భవానీలు లడ్డూ ప్రసాదం కొనుగోలు చేశారు.

భవానీలతో కలిసి గిరి ప్రదక్షిణ చేసిన ఆలయ ఇఒ భ్రమరాంబ : భవానీ దీక్షా విరమణ మహోత్సవాలలో భాగంగా ఆదివారం గిరిప్రదక్షిణ కార్యక్రమంలో దుర్గగుడి కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, ఎల్. రమాదేవి, వైదిక కమిటీ సభ్యులు సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో భవానీల ఇబ్బందులను అడిగి తెలుసుకుని తగు ఏర్పాట్లు చేశారు.

భవానీ దీక్షా విరమణల సందర్భంగా సిపి ఆకస్మిక తనిఖీలు : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దీక్షా మాల విరమణలు పురస్కరించుకొని 15వ తేదీ నుండి నేటి వరకూ జరుగుతున భవానీ దీక్షా విరమణల సందర్భంగా రాత్రి సమయంలో నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా పర్యటించి పెరిగిన భవాని భక్తుల రద్దీని దష్టిలో



పెట్టుకుని గిరిప్రదక్షణపై సమగ్ర పరిశీలన చేశారు. సీతమ్మ వారి పాదాలు, పద్మావతి ఘాట్, భవానీ ఘాట్ మరియు పున్నమీ ఘాట్ లతోపాటు హోమగుండాలు, మాల, విరుముడి విరమణ, ప్రసాదం కౌంటర్ ప్రదేశాలను, క్యూ లైన్‌లను, మరియు ట్రాఫిక్ డైవర్షన్ ప్రదేశాలను ఆకస్మికంగా పర్యటించి, ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహించు అధికారులను మరియు సిబ్బందిని అప్రమత్తం చేశారు.

నేడు మహా పూర్ణాహుతితో ముగియనున్న భవానీ దీక్షలు : గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న దుర్గాభవానీల మాలా విరమణ కార్యక్రమం సోమవారం మహా పూర్ణాహుతితో ముగియనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ప్రజాస్వామిక హక్కుల కోసం నిరంతర కృషి

కాకర్ల నాగేశ్వరరావు సంస్మరణ సభలో వక్తలు



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రజాస్వామిక హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి కాకర్ల నాగేశ్వరరావు అని వక్తలు అన్నారు. ప్రజాస్వామ్య వాది, ప్రజాస్వామ్య హక్కుల ఉద్యమ కార్యకర్త కాకర్ల నాగేశ్వరరావు సంస్మరణ సభ ఆదివారం గిరిపురంలోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో జరిగింది. తొలుత సభకు అధ్యక్షత వహించిన ఓపిడిఆర్ ప్రధాన కార్యదర్శి వి.హనుమంతరావు మాట్లాడుతూ కాకర్ల నాగేశ్వరరావు ఓపిడిఆర్ ఆవిర్భావం నుండి కృష్ణాజిల్లా కమిటీ సభ్యులుగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఉన్నారన్నారు. జమిందారీ వ్యతిరేక పోరాటాల్లో పాల్గొని కమ్యూనిస్టుల, ప్రజల, ప్రజాస్వామిక హక్కుల కోసం, పోలీసు నిర్బంధాలకు వ్యతిరేకంగా నిలబడి ప్రజల హక్కుల కోసం కృషి చేశారన్నారు. హక్కుల ఉద్యమ పురోగమనానికి ఓపిడిఆర్‌కు అన్ని రకాలుగాను సహాయ సహకారాఉల అందించారన్నారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఏసు మాట్లాడుతూ కాకర్ల నాగేశ్వరరావుతో తనకు అనుభందాన్ని గుర్తుచేసుకున్నారు. జనసాహితీ రాష్ట్ర అధ్యక్షులు దివికుమార్ మాట్లాడుతూ ఓపిడిఆర్ ఏర్పడటానికి ముందునుండి కాకర్ల నాగేశ్వరరావు ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం కృషి చేశారన్నారు. 1977లో కృష్ణాజిల్లా ఉప్పెన సందర్భంగా ఓపిడిఆర్ చేసిన కృషిలో ఆయన భాగస్వామ్యాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు ముప్పాళ్ల భార్గవశ్రీ, కృష్ణాజిల్లా నాయకులు యు.వీరబాబు, జనసాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అరుణ, స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు సి.విజయ పాల్గొని ప్రసంగించారు.

నాణ్యమైన విద్యకు కేరాఫ్ ఇగ్నో

- సంచాలకులు ప్రసాద్‌బాబు వెల్లడి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించే విద్యా సంస్థల్లో ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ముందు వరుసులో ఉందని ఆ సంస్థ విజయవాడ ప్రాంతీయ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ బీ. ప్రసాద్‌బాబు అన్నారు. కేబీఎన్ కళాశాల ఇగ్నో స్టడీ సెంటర్ నూతన విద్యార్థుల ఇండక్షన్ మీటింగ్ ఆదివారం ఆ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో ఇగ్నోకు ప్రత్యేక స్థానముందన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జే.వీ. చలపతిరావు, స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీ.ఎల్. రమేష్ పాల్గొన్నారు.



గిరి ప్రదక్షిణ భవానీలకు పాలు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని ఆంజనేయ వాగు సెంటర్‌లో కొత్తకొండ వీరయ్య కుమారుడు కొత్తకొండ చంద్రరావు ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ చేయు భవానీలకు ఆదివారం పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మంది భవానీ భక్తులకు పాలు పంపిణీ చేసి చంద్రరావు తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ మహేష్, అంజలి వారి కుమారులు పాల్గొన్నారు.

ఘనంగా ట్విన్స్ డే వేడుకలు

- కవల పిల్లలతో ఆట పాటలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

శ్రీదేవి సాంస్కృతిక సాంఘిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని కల్చరల్ సెంటర్ నందు ఆదివారం సాయంత్రం 'ట్విన్స్ డే' వేడుకలు ఘనంగా జరిగాయి. కవల పిల్లలతో నిర్వహించిన ఈప్రత్యేక కార్యక్రమంలో చిన్నారులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించడంతో పాటు సరదాగా పాటలు పాడి కార్యక్రమాన్ని అలరింపచేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దూపాటి శ్రీదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ కవలల దినోత్సవం సందర్భంగా 35 జంటలతో ఈకార్యక్రమాన్ని నిర్వహించి నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి అతిథులుగా ఏపి ఫైబర్ నెట్ ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి, శాతవాహన కళాశాల ప్రిన్సిపాల్ రమా సత్యనారాయణ, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమి కార్యదర్శి గోళ్ల నారాయణరావుతో పాటు పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఏకలవ్య ఆదర్శ పాఠశాలల క్రీడా పోటీలు

- జిమ్నాస్టిక్స్‌లో తెలుగురాష్ట్రాల విద్యార్థుల హవా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ స్థాయి క్రీడా పోటీలు నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల, పటమట ఇండోర్ స్టేడియం, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. ఆంధ్రా లయోలా కళాశాల ఇండోర్ స్టేడియంలో బాల బాలికలకు బాక్సింగ్ పోటీలు జరిగాయి. బాక్సింగ్ పోటీల సందర్భంగా రింగ్‌లోని బాక్సర్‌లను ఉత్తేజపరుస్తూ తోటి క్రీడాకారులు అరుపులతో ఇండోర్ స్టేడియం హోరెత్తించారు. జిమ్నాస్టిక్స్, టేబుల్ టెన్నిస్ పోటీలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి.

జిమ్నాస్టిక్స్... : అండర్ -14 బాలురు ఫ్లోర్ ఎక్సర్‌సైజ్ ఈవెంట్‌లో ఆంధ్రప్రదేశ్ నుండి వి.లక్ష్మణ్ ప్రథమ స్థానం సాధించగా, మహారాష్ట్రకు చెందిన కె.క్రొనాల్ ద్వితీయ స్థానం, మధ్యప్రదేశ్‌కు చెందిన బి.ఆదిత్య మూడవ స్థానం సాధించారు. బాలికల విభాగంలో బి.అమూల్య (



తెలంగాణ), కె.తేజస్వి (ఆంధ్రప్రదేశ్), ఎం.జ్యోతిక (తెలంగాణ) వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. అండర్ -19 విభాగంలో బాలుర విభాగంలో బి.రాజు (మధ్యప్రదేశ్), జె.చిరంజీవి (ఆంధ్రప్రదేశ్), డి.దేవ్ (మధ్యప్రదేశ్)మొదటి మూడు స్థానాలు సాధించగా, బాలికల విభాదంలో ఎ.వైష్ణవి (తెలంగాణ), పి.సావిత్రి (ఆంధ్రప్రదేశ్), అంకిత (మహారాష్ట్ర) మొదటి మూడు స్థానాలు సాధించారు.

కబడ్డీ... : కబడ్డీలో బాలుర విభాగంలో పూల్ ఏ మొదటి మ్యాచ్‌లో తెలంగాణ - ఉత్తర్‌ప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 98-17 పాయింట్ల తేడాతో తెలంగాణ ఘన విజయం సాధించింది. పూల్ బీ రెండవ మ్యాచ్‌లో ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 68-34 పాయింట్లతో ఛత్తీస్‌ఘడ్ విజయం సాధించింది. బాలికల విభాగంలో తెలంగాణ - మహారాష్ట్ర జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 77-25 పాయింట్లతో తెలంగాణ జట్టు విజయం సాధించింది.

టేబుల్ టెన్నిస్... : అండర్ -14 బాలుర సింగిల్స్‌లో ఉత్తరాఖండ్ - ఒడిసా జట్ల మధ్య జరిగిన పోటీలో ఉత్తరాఖండ్ జట్టు విజయం సాధించింది. ఉత్తరాఖండ్‌కు చెందిన సూర్యాంశ్ చౌహాన్ , ఒడిసాకు చెందిన లోకేష్ అట్టాకపై 11-8, 11-3, 11-3 పాయింట్లతో విజయం సాధించాడు. మరో మ్యాచ్ గుజరాత్ - మధ్యప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 3-0 తేడాతో విజయం సాధించింది. గుజరాత్‌కు చెందిన రథ్య జయదీప్ కుమార్ మధ్యప్రదేశ్‌కు చెందిన నివేష్ దొడ్వాపై 114, 11-5, 11-7 పాయింట్లతో విజయం సాధించారు.





మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపరాణి

పోరాటాలకు సన్నద్ధం కావాలి

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పిలుపు
- ఘనంగా కృష్ణాజిల్లా 11వ మహాసభ ప్రారంభం
- భారీ ప్రదర్శనలో ఉత్సాహంగా ముందుకు సాగిన శ్రేణులు

ప్రజాశక్తి - గన్నవరం, కృష్ణాప్రతినిధి

భవిష్యత్తు పోరాటాల కాలమని, కార్మికులు అందుకు సమాయత్తం కావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. కార్మికులు కన్నెర్ర చేస్తే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని స్పష్టంచేశారు. సిఐటియు కృష్ణాజిల్లా 11వ మహాసభ సందర్భంగా ఆదివారం గన్నవరంలో బహిరంగ సభ, భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి కళ్లం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎనిమిదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి...ప్రజలకు చేసిందేమీలేదన్నారు. పేదల సంక్షేమానికి కషి చేస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ దానిని విస్మరించారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు నానాటికీ పెరిగిపోతున్నాయని, కార్మికులకు కనీస వేతనాలు దక్కడంలేదని, కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని, నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చే ముందు వరకు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరోమాట ఈ పద్ధతిలో మాట్లాడితే కార్మికవర్గం చూస్తూ ఊరుకోదన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు మూతపడుతున్నా ముఖ్యమంత్రి జగన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు 50 ఏళ్లు అధికారంలో ఉంటారని కలలు కన్నారని, చివరకు అవి కల్లలే అయ్యాయని అన్నారు. జగన్ తన తీరు మారకుండా ప్రజలంతా ఫ్యాన్ పవర్ కట్ చేస్తారని హెచ్చరించారు. పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరిచి కార్మికవర్గ ప్రయోజనాల కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు.

కదంతొక్కిన శ్రేణులు

ముందుగా గన్నవరం పురవీధుల్లో కార్మికులు కదం తొక్కారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి సుందరయ్య పార్క్ వరకు వేలాదిమంది జాతీయ రహదారిపై భారీ ప్రదర్శన జరిపారు. 11 భారీ అరుణ పతాకాలతో కార్యకర్తలు ముందుకు సాగారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలా టోకుగా కార్పొరేట్లకు విక్రయిస్తుందో తెలిపే నమూనాలను ప్రదర్శిస్తూ ప్రజలను ఆలోపించజేశారు. ఈ వినూత్న ప్రదర్శనలు ప్రజలకు విశేషంగా ఆకర్షించాయి. ప్రజానాట్య మండలి కళాకారులు వివిధ వేషధారణలతో పాల్గొన్నారు. అనంతరం సుందరయ్య పార్క్ వద్ద బహిరంగ సభ జరిగింది.





భారీ ప్రదర్శన







అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు



మాదల వెంకటేశ్వరరావు



కళ్లం వెంకటేశ్వరరావు



పిల్లి మహేష్



జెండా ఎగురవేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న బొడ్డు నాగేశ్వరరావు



కార్మికులపై పన్నులు...కార్పొరేట్లకు రాయితీలు....


సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపరాణి



సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ స్వరూప రాణి మాట్లాడుతూ సంపద సష్టిస్తున్న కార్మికులపై పాలకులు పన్నులు వేస్తున్నారని, ధరలు పెంచి భారం మోపుతున్నారని అన్నారు. మరోపక్క కార్పొరేట్ల ఆదాయాలు భారీగా పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం టోకుగా కార్పొరేట్లకు అమ్మేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. విశాఖ ఉక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటీకరణ ప్రమాదం నుండి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారున. కార్పొరేట్ల కోసం ఊడిగం చేస్తున్న ప్రధాని మోడీ విధానాలను ప్రతిఘటిస్తున్న వామపక్షాలపై కత్తికడుతున్నారని విమర్శించారు.

ఉద్యోగులకు భద్రత లేకుండా పోయింది

మాజీ పిడిఎఫ్ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు



మాజీ పిడిఎఫ్ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ పాలనలో కార్మికులకే కాదు ఉద్యోగులకూ భద్రత లేకుండా పోయిందన్నారు. కార్మిక చట్టాల్లో మార్పులు కార్పొరేట్లకు అనుకూలంగా ఉంటున్నాయని విమర్శించారు. కార్మికులు పోరాటాలకు సిద్ధంకావాలన్నారు. కార్మికుల ప్రయోజనాల కోసం పాటుపడే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

కార్మికుల సంక్షేమ నిధిని మళ్లిస్తున్న వైసిపి ప్రభుత్వం

సిఐటియు కృష్ణాజిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి



సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. వీటిపై ఆందోళనలు నిర్వహిస్తున్న అక్రమంగా అరెస్టులు చేస్తోందన్నారు. సమస్యల పరిష్కారానికి కార్మికులు, ఉద్యోగులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సుందరయ్య, అట్లూరి స్ఫూర్తితో ముందుకు సాగాలి

శ్రామిక మహిళ కృష్ణాజిల్లా కార్యదర్శి ధనశ్రీ



శ్రామిక మహిళ కృష్ణాజిల్లా కార్యదర్శి ధనశ్రీ మాట్లాడుతూ కార్మిక పోరాటాలకు పురిటిగడ్డ గన్నవరం అని అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, అట్లూరి శ్రీమన్నారాయణ, గొర్జీ జేజే రావు వంటి నాయకుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. శ్రామిక మహిళలు సంఘటితమైతే సమస్యల పరిష్కారానికి పాలకులు దిగివస్తారన్నారు. తొలుత సిఐటియు మండల అధ్యక్షులు పిల్లి మహేష్ అతిధులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సభలో ఆర్థిక రంగ విశ్లేషకులు గన్నె వెంకటరావు, సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై.నరసింహారావు, సిఐటియు నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, నల్లి ఆంజనేయులు, రామరాజు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ తదితరులు విప్లవ గేయాలను ఆలపించారు.



గేయాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎంఎల్ఎ వసంత, ఎంఎల్‌సి తలశిల, ఎంపిపి ప్రసన్నకుమారి తదితరులు

సచివాలయ వ్యవస్థతో పారదర్శక పాలన : ఎంఎల్ఎ వసంత

ప్రజాశక్తి -విజయవాడ రూరల్ : ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి పాలనలో నూతన అధ్యాయానికి తెరతీశారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. గొల్లపూడిలో రూ.50 లక్షలతో నిర్మించిన గొల్లపూడి-1 సచివాలయ భవనాన్ని, రూ.25 లక్షలతో నిర్మించిన విలేజ్ క్లినిక్‌ను ఎంఎల్ఎ వసంతతోపాటు సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500లకు పైగా సేవల సచివాలయాల్లో అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రసన్నకుమారి, జడ్‌పిటిసి సభ్యులు సువర్ణరాజు, ఎంపిడిఓ భార్గవి, తహశీల్దార్ శ్రీనివాస నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కృష్ణా స్థాయిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నున్నలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పది రోజులపాటు భీమవరపు షణ్ముకరెడ్డి స్మారక క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నవీన్, శ్రీకాంత్ వాసు తెలిపారు. వికాస్ కాలేజీ రోడ్డులో గల బివిఆర్ గ్రౌండ్‌లో భీమవరపు కోటి రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.15,116, రూ.10,116 నగదుతోపాటు షీల్డులు కూడా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




ఆహార సలహా సంఘాలు

ఉన్నట్టా ! లేనట్టా !!

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రజలకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ జరుగుతోందీ, లేనిదీ పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆహార సలహా సంఘాలు క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించటంలేదు. అన్ని రాజకీయ పార్టీలతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉండే ఈ కమిటీలు నిత్యావసర సరుకుల పంపిణీపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఏమైనా సమస్యలుంటే కమిటీల ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేవి. కానీ కొన్నేళ్లుగా ఈ కమిటీలు పని చేస్తున్న దాఖలాలే లేవు. నిత్యావసర సరుకుల పంపిణీపై పర్యవేక్షణ లోపించిందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. దీంతో ప్రజలకు చేరాల్సిన బియ్యం, పంచదార, ఇతర సరుకులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయనే విమర్శలున్నాయి. పంపిణీ పర్యవేక్షణకు ఆహార సలహా సంఘాల్లో గ్రామస్థాయిలో సర్పంచ్, మండల స్థాయిలో మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఛైర్మన్ల సారథ్యంలో ఈ కమిటీలు పని పనిచేస్తాయి. ప్రతి నెలా క్రమం తప్పకుండా సమావేశాలు జరిపి సమస్యలపై చర్చించేవి. కానీ ప్రస్తుతం ఈ కమిటీలు అసలు ఉన్నాయో లేవో తెలియని పరిస్థితి నెలకొంది. ఆహార సలహా సంఘాలు లేకపోవటంతో రేషన్ డిపోల్లో నిత్యావసర సరుకుల పంపిణీపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. గతంలో కమిటీలు ఉన్నప్పుడు, రేషన్ డిపోల నుంచి ప్రజలకు సరుకులను సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకునేవారు. కమిటీలే లేకపోవటంతో డిపోల నుంచి సరుకుల పంపిణీని సరిగా పట్టించుకోవడంలేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కమిటీలు లేకపోవటంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు నిత్యావసర సరుకుల పంపిణీలో జరుగుతున్న లోపాలను ఎత్తి చూపలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే అన్ని స్థాయిల్లో ఆహార సలహా సంఘాలను పునరుద్ధరించాలని పలు రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.

నున్నకు మంత్రులు, ఎంఎల్ఎ, ఎంపిల రాక

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : గొల్లపూడి ఎఎంసి మాజీ చైర్మన్ కొమ్మ కోటేశ్వరరావు (కోట్లు) కుమార్తెలు వర్షిత, వర్షితలకు ఆదివారం నున్నలో నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జోగి రమేష్, అంబటి రాంబాబు, గన్నవరం ఎంఎల్ఎ డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ తదితరులు పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి తలశిల రఘురామ్, ఎంపిలు బాలశౌరి, నందిగం సురేష్, ఎంపిపి ప్రసన్నకుమారి, నాగిరెడ్డి, శివరామిరెడ్డి, జీతం శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, ఎంఎల్‌సి తలశిల రఘురామ్, ఎంపిపి ప్రసన్నకుమారి అధికారులు



ముగిసిన క్లాప్ వారోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ ఆధ్వర్యాన చేపట్టిన 'క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు నగరంలోని మూడు సర్కిళ్లలో ప్రతి సచివాలయ పరిధిలో వారం రోజులపాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. వారోత్సవాల ముగింపు కార్యక్రమాలను కూడా నగరంలోని మూడు సర్కిళ్లలోనూ మరింత ప్రత్యేకంగా నిర్వహించారు. మూడు సర్కిల్స్ జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీలు, మానవహారం నిర్వహించారు. సర్కిల్ -1 పంజా సెంటర్‌లోను, సర్కిల్-2 రాఘవయ్య పార్క్ నుండి లెనిన్ సెంటర్ వరకు, సర్కిల్ -3 రామవరప్పాడు రింగ్ నుండి గుణదల మేరీమాత గుడి వరకు స్వచ్ఛ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అందరూ మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ నగరానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కెవి.సత్యవతి, సిఎంఒహెచ్ రత్నావళి, జోనల్, అసిస్టెంట్ కమిషనర్లు, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్ వైజర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్‌బికె ఉద్యోగుల నూతన కమిటీ



ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : గొల్లపూడి ఎఎంసి ఆవరణలో ఎన్టీఆర్ జిల్లాస్థాయి రైతు భరోసా కేంద్రం ఉద్యోగుల సమావేశం ఆదివారం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విజయ్ మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా వి.జయ సాయినాథ్, కార్యదర్శిగా కె.గోపి బాబు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి.నాగరాజు, పి.ప్రసాద్, సిహెచ్.గోపాల్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వై.నరేంద్ర, కోశాధికారిగా బి.నరేంద్ర కుమార్ నాయక్, మహిళా కార్యదర్శిగా పి. నాగమణి శ్రీ, ఉమ్మడి కార్యదర్శులుగా కే.శ్రీకాంత్, యు.శ్రీను, వి.విక్టర్ శ్యామ్ పాల్, జె.కార్తిక్, అదనపు కార్యదర్శులుగా షేక్. మస్తాన్, ఎ.రత్నకుమార్, నిర్వాహక కార్యదర్శులుగా కే.రాకేష్, వి. చంద్రశేఖర్, కే.శివరాణి, ఐ.హాన్స్ కుమార్ రాయ్, ఈసీ మెంబర్లుగా ఏ.ఉదయ భాస్కర్, కే.రఘు, ఆర్.భూపతి, షేక్ మౌలాలి అదిల్, వి.పవన్ శేఖర్, సిహెచ్.శ్రీనివాస్, బి.సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వరరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి కే. మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి కోలాహలంలో కొల్లలుగా అవార పిల్లలు

ప్రజాశక్తి - విజయవాడ : ధనుర్మాసం మొదటి ఆదివారం వేకువనే పర్యావరణ పరిరక్షణ సంస్థ అవార ఆధ్వర్యంలో ప్రకృతిలో పిల్లల శిబిరం రాజధాని గ్రామ పరిసరాల్లో కృష్ణానది తీరాన ఆదివారం జరిగింది. పలువురు చిన్నారులు తమ తల్లితండ్రులతో వచ్చి అవార స్విమ్మర్లు, సభ్యులు, వారి పిల్లలు, అరవింద పాఠశాల విద్యార్థులతో చేరి "చెత్త ఏరి - కలుపు పీకి - మొక్క నాటు" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. అతిథులుగా కుటుంబసమేతంగా విచ్చేసిన కెఎల్‌యు విశ్వవిద్యాలయం అధ్యాపకుడు డాక్టర్ శ్రీహర్ష వీరి పరుగు - పాట - ఈత శిక్షణ కార్యక్రమాలను నిశితంగా పరిశీలించారు. చిన్నారుల శుచి - హరిత కార్యకలాపాలను చిత్రీకరించి కొనియాడారు. ఇప్పుడైనా ఈ భవిష్యపౌరుల వికాసం కోసమైనా, అరవింద పాఠశాల వలె మిగతా విద్యాసంస్థలు, పౌరులు, తల్లితండ్రులు కాస్త ప్రకృతి పట్ల ప్రత్యేక గౌరవం చేతలలో చూపి, పరిరక్షణ పెంపొందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు షారోన్, కృష్ణ, మహిళా-పిల్లల ఈత శిక్షకురాలు శకుంతలాదేవి, రాజరాజేశ్వరి, డాక్టర్ మదుల పాల్గొన్నారు. ప్రతి శని-ఆదివారం వేకువ 6 గంటలకే నిరాటంకంగా మొదలయ్యే ఈ ప్రకృతిలో పిల్లల శిబిరంలో పాల్గొన ఆసక్తి గల తల్లితండ్రులు 9494126812 లో సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.



మొదటి పేజీ తరువాయి

పనిలేని ప్రతి కార్మికుడికీ ఉపాధి

కల్పించాము. లక్ష్యానికనుగుణంగా వచ్చే మార్చి నాటికి మిగిలిన పని దినాలను పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికి సుమారు 95 శాతం పూర్తి చేశాం.

ప్రశ్న : మొత్తం ఎన్ని కోట్లు కేటాయించారు ? కార్మికులకు కూలి రూపంలో ఎంత చెల్లించారు?

జిల్లాకు రూ.133.64 కోట్ల మేర ప్రభుత్వం కేటాయించింది. కార్మికులకు కూలి రూపంలో ఇప్పటివరకు రూ.115 కోట్లు చెల్లించాం.

ప్రశ్న : జిల్లావ్యాప్తంగా జాబ్ కార్డుల పంపిణీ లక్ష్యమెంత? ఎన్ని జాబ్ కార్డులు మంజూరు చేశారు?

జిల్లాలో పని కావాలని వచ్చిన ప్రతి కార్మికుడికీ పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం. జిల్లాలోని 16 మండలాల పరిధిలో 2.91 లక్షల జాబ్‌కార్డులు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. ఇప్పటి వరకు 2.90 లక్షల జాబ్ కార్డులను మంజూరు చేశాం. 1.64 లక్షల జాబ్ కార్డులకు 2.95 లక్షల మంది కూలీలు వివిధ రకాల పనులకు వస్తున్నారు.

ప్రశ్న : జిల్లాలో ఏఏ పనులు జరుగుతున్నాయి?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు అనుగుణంగా వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రధానంగా పంట కాల్వల పూడికతీత పనులు, తోటల పెంపకం, గ్రామాల మధ్య పంట పొలాలకు వెళ్లడానికి వీలుగా అంతర్గత రహదారుల నిర్మాణం తదితర పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న : ఇటీవల కొత్తగా వచ్చిన మునగతోటల పెంపకం, నర్సరీల ఏర్పాటు పనులు ఎలా జరుగుతున్నాయి?

జిల్లాలో ఈ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు మునగతోటల పెంపకం జరుగుతోంది. ముఖ్యంగా గర్భిణుల్లో రక్తహీనత తొలగించి, పోషక విలువలు పెంచడానికి మునగాకు, దాని కాయలు ఎంతోగానో ఉపయోగపడతాయి. ఈనేపథ్యంలో మునగతోటల పెంపకానికి ఎంతో మంది ఆసక్తి చూపుతున్నారు. ఒక్కో నర్సరీలో ఐదు వేల మొక్కల చొప్పున 20కిపైగా నర్సరీలను ఏర్పాటు చేశాం. 100 ఎకరాల పరిధిలో వివిధ రకాల వ్యక్తిగత తోటల పెంపకం జరిగింది. ఒక్కో నర్సరీకి రూ.30 వేల చొప్పున నిధులను కేటాయించాం.

ప్రశ్న : అమృత్ సరోవర్ పథకం ముఖ్యఉద్దేశం ఏమిటి? దాని ద్వారా ఏఏ పనులు జరుగుతున్నాయి?

కేంద్ర ప్రభుత్వ పథకం 'అమృత్ సరోవర్' ద్వారా చెరువుల్లో పూడిక తీసి, కట్టలను పటిష్టం చేయడం జరుగుతోంది. ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా జరిగిన పనులతో 10 వేల క్యూబిక్ మీటర్ల సామర్థ్యం మేర నీటిని నిల్వ చేయగలిగాము. చెరువుల చుట్టూ ఎంతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేశాం. భూగర్భ జలాలను వృద్ధి చేస్తున్నాం. తద్వారా వ్యవసాయ పంటలకు, ఆక్వాకు, పశువులకు నీటి సదుపాయం కలుగుతుంది.

ప్రశ్న : ఎన్ని చెరువుల్లో పూడిక తీయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు? ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు?

జిల్లాలో ఈ ఏడాది 75 చెరువుల్లో పూడిక తీసి, పెద్దఎత్తున నీటిని నిల్వ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. ఇప్పటివరకు 23 చెరువుల్లో పూడిక తీశాం. మిగిలిన చెరువుల్లో ఈ ఆర్థిక సంవత్సరంలోపు పూడిక తీస్తాం. పూడిక తీసే పనికి ఒక్కో చెరువుకు అక్కడి పని పరిస్థితి ఆధారంగా రూ.3 లక్షల నుండి రూ.5 లక్షల వరకూ కేటాయిస్తాం.

అపరాల సాగుపై తుపాను దెబ్బ

తట్టుకోవడానికి అనుకూలమైన విత్తనాలను రైతులు సాగు చేస్తారు. ఎల్‌బిజి 645, 752, 782, 104, జిబిజి 45 రకం తదితర రకాలను సాగుచేస్తారు. మార్కెట్లో ఈరకం విత్తనాలు రైతులకు అందుబాటులో లేవు. నవంబర్ చివరివారంలో చల్లాల్సిన విత్తనాలు తుపాను కారణంగా ఆలస్యమైంది. దీంతో 80 రోజుల కాలపరిమితి కలిగిన 752 రకం విత్తనాల అవసరం ఎక్కువగా ఉంది. రైతు భరోసా కేంద్రాల్లో ఎక్కడా ఈరకం విత్తనాలు అందుబాటులో లేవు. ఈ ప్రాంత రైతులు రబీలో అంతగా సాగు చేయని పియు 31 విత్తనం మాత్రమే అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయశాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలో రైతులు తమకు అవసరమైన విత్తనాల కోసం ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని వారం రోజుల వరకు రూ.80 ఉన్న కిలో విత్తనాలను తాజాగా రూ.100 నుంచి రూ.110 వరకు విక్రయిస్తున్నారు. విత్తనాల ధర పెరిగినా వాటి నాణ్యత ఎలా ఉంటుందో అర్థం కావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నిర్మాణం ప్రారంభించని మిల్క్ బూత్ కేంద్రాలు రద్దు

ప్రజాశక్తి-చల్లపల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిల్క్ బూత్ కేంద్రాల నిర్మాణం చల్లపల్లి మండలంలో కొన్నిచోట్ల రద్దయ్యాయి. అవనిగడ్డ నియోజకవర్గంలో గతంలో 25 పాల కేంద్రంలో భవనాలు మంజూరు చేసి ఒక్కొక్క భవనానికి రూ.16 లక్షలు నిధులు మంజూరు చేశారు. భవన నిర్మాణానికి స్థలాలు కొరత రావటంతో నిర్మాణాలు ప్రారంభించలేదు. చల్లపల్లి మండల పరిధిలోని కొత్త మాజేరులో ఒక భవనం చివరి దశకు చేరుకోగా ఒక్కలగడ్డలో బేస్మెంట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. మిగిలిన ప్రాంతాల్లో ఎక్కడా నిర్మాణాలు ప్రారంభం కాలేదు. దీనిపై పంచాయతీరాజ్ డిఇ ప్రారంభించని భవనాలను నిలిపివేయాలని ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. కొత్త మాజేరు, వక్కలగడ్డ పాల కేంద్రాలను మాత్రమే నిర్మిస్తున్నామనీ, మిగిలిన వాటిని రద్దు చేశారని తెలిపారు. ప్రభుత్వం మళ్లీ ఉత్తర్వులు ఇస్తే తిరిగి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు

స్వీట్స్ షాపు ప్రారంభం

కొడాలి నాని, మణిశర్మ, కోటి హాజరు

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక ఏలూరు రోడ్డులో ఆదివారం



స్వీటు షాపు ప్రారంభంలో కొడాలి నాని, కోటి, మణిశర్మ

నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ షాప్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), సినీ సంగీత దర్శకులు మణిశర్మ, కోటిలు ప్రారంభించారు.

ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మాచవరం జండా చెట్టుకు చెందిన రిక్షా కార్మికుడు షేక్ సర్దార్ కుమార్తె మరియంబి



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న బండి రామకృష్ణ

వివాహానికి మైనార్టీ హక్కుల వేదిక ప్రతినిధులు, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ రిక్షా తొక్కితే గాని పూట గడవని నిరుపేద సర్దార్ కుటుంబానికి మైనార్టీ హక్కుల వేదిక అండగా ఉండటం అభినందనీయమన్నారు. సర్దార్ చిన్న కూతురు మరియంబి వివాహాన్ని పురస్కరించుకొని రూ.5000 నగదు, బియ్యం, బట్టలు,చికెన్‌ను మైనార్టీ హక్కుల వేదిక ప్రతినిధులు సమకూర్చిన రూ.3000ను బండి రామకృష్ణ అందజేశారు. వివాహంలో ఏర్పాటు చేసే విందుకు కావాల్సిన సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడుగడ్డం రాజు, డివిజన్ ఇన్చార్జిలు మణిబాబు, సుదర్శన్, రామ్ జ్యోతి, కరుణాకర్, మైనార్టీ హక్కుల ప్రతినిధులు ఇక్బాల్, సిద్దిక్, సమ్మత్, సర్దార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బండి శ్రీనివాస్, పక్కన చంద్రశేఖరరెడ్డి తదితరులు

సమ్మెకైనా వెనుకాడం

ఎపిఎన్‌జిఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్

ప్రజాశక్తి-గుడివాడ

జనవరి నెలలోపు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యోగ జేఏసీగా ఏర్పడి సమ్మెకు వెళ్తామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం ఎన్‌జీవోస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. ఉద్యోగులు పనిచేసే కార్యాలయాలకు తెల్ల పేపర్లు కూడా సరఫరా చెయ్యలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటుగా ఉందన్నారు. నెలలో ఒకటో తేదీన అందించాల్సిన జీతాలు ఎప్పుడు పడతాయో అర్థం కావడం లేదన్నారు. విశ్రాంత ఉద్యోగులకు డబ్బులు సకాలంలో రావడం లేదన్నారు. ఉద్యోగుస్తులు దాచుకునే డబ్బును కూడా ప్రభుత్వం చెల్లించకుండా తాత్సారం చేస్తోందన్నారు. డిఏ, పిఆర్‌సి, ఎరియర్స్ విషయంలో ప్రభుత్వం ఇదిగో, అదిగో చెల్లిస్తామంటూ మాయ మాటలు చెబుతోందన్నారు. ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాలు ఎప్పుడూ లాలూచీ పడబోవని గుర్తు పెట్టుకోవాలన్నారు. తమ సమస్యలకు ప్రభుత్వం స్పందించకుంటే జరిగే పరిణామాలు వేరుగా ఉంటాయన్నారు. 2023 జనవరికల్లా తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవోస్ కార్యాలయం ప్రారంభం

ఉద్యోగులను ఐక్యంగా ఉంచుతూ సమస్యల పరిష్కారానికి గుడివాడ ఎన్జీవోస్ అసోసియేషన్ నేతలు చేస్తున్న కృషి అభినందనీయమని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌జీవోస్ అసోసియేషన్ భవనం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అసోసియేషన్ కార్యాలయాన్ని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని ఇతర సంఘాలకు భిన్నంగా గుడివాడ అసోసియేషన్ అనేక కార్యక్రమాలను ఎంతో విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఉల్లి కృష్ణ, గుడివాడ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫరీద్‌భాషా, జి.రాజేంద్రప్రసాద్, ఎన్జీవో నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ ఆనంద్‌కుమార్ సస్పెన్షన్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మచిలీపట్నం చిలకలపూడి రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ (మైనారిటీ బాలుర) పాఠశాల ప్రిన్సిపాల్ బి.ఆనంద్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఏపిఆర్‌ఈఐ కార్యదర్శి ఆర్.నరసింహారావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపల్‌తో సన్నిహితంగా మెలిగిన మహిళా ఉద్యోగిని విధులు నుంచి తొలగించారు. ప్రిన్సిపల్, మహిళా ఉద్యోగినితో శృంగార చేష్టలు చేస్తూ కెమెరాకు చిక్కిన విషయం విధితమే. స్కూల్ ప్రాంగణంలోనే నీచమైన చర్యలకు పాల్పడినట్లు విచారణాధికారుల నివేదికలో గమనించినట్లు ఉత్తర్వులో కార్యదర్శి పేర్కొన్నారు. ప్రస్తుతం మునునూరు రెసిడెన్షియల్ (బాలికల) పాఠశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న పి.సాంబశివరావును ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ప్రతిభ కలిగిన డిగ్రీ పేద విద్యార్థినికి విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మచిలీపట్నం రాజుపేట మున్సిపల్ కౌన్సిలర్‌గా రెండుసార్లు పనిచేసిన నరహరశెట్టి వేణుగోపాలరావు మనవరాలు జయలక్ష్మి స్థానిక డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ మూడో సంవత్సరం చదువుతుంది. గతంలో 10వ తరగతి పట్టణంలో ప్రథమ స్థానాన్ని పొందిన జయలక్ష్మికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న పరిస్థితులను గుర్తించి సాయిన వీరభద్రయ్య, వీర రాఘవమ్మ ట్రస్ట్, లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున చెరో రూ.5000 కలిపి రూ.10వేలను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా సుశీలరావు మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థుల్ని ప్రోత్సహించడమే తమ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఈ సహాయాన్ని తన కుమార్తె సాయన సంధ్య అందించారని తెలిపారు. లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ఇద్దరు ఆడపిల్లలతో



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న సుశీలరావు, బాలాజీ తదితరులు

ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి తన వంతుగా రూ.5000 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. జయలక్ష్మి అక్క కృష్ణా యూనివర్సిటీలో ఎంబీఏ చదువుతుండగా, జయలక్ష్మి మంచి మార్కులతో బీకాం ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిందని వివరించారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సమాజంలో స్తోమత ఉన్న వాళ్ళు సహకరించి ఆదుకోవాలని బాలాజీ విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో కోటక్ మహీంద్రా బ్యాంకు ఉద్యోగి తాడేపల్లి రమేష్ నరహరశెట్టి ప్రసాద్, జి.లక్ష్మీనారాయణ, సీతంశెట్టి పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేతలను విడుదల చేయాలని ధర్నా

ప్రజాశక్తి -గుడ్లవల్లేరు

బీమాకోరేగావ్ కేసులో కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి 4 సంవత్సరాల నుండి జైల్లో నిర్బంధించి ఉంచిన పౌరహక్కుల నేతలు 16 మందిని విడుదల చేయాలని దళిత సంఘాలు, కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని డోకిపర్రు గూడెం సెంటర్‌లో ఆదివారం



ధర్నా నిర్వహించారు. సిపిఎం గుడ్లవల్లేరు మండల నాయకులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడారు. అమెరికన్ ఫోర్సెనిక్ లేబోరేటరీ పత్రాలు ఫేక్ అని తేల్చినా ఇంకా వారిని నిర్బంధించటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పెద్దపూడి కోటేశ్వరరావు, కౌలురైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు దారం శ్రీనివాస్, అంబేత్కర్ యూత్ నాయకులు కొండబత్తిన శ్రీనివాసరావు, బొడ్డు నరసింహారావు, పాలిమెట్ల శ్రీను, గూడవల్లి వీరయ్య, పరంగి అదిశేషు, గంద్రపు విజయకుమార్, పాలిమెట్ల ఎలీషా, గూడవల్లి రాంబాబు, చిలకా చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య సేవలు

ప్రజాశక్తి-నాగాయలంక

మండల కేంద్రమైన నాగాయలంకలో మారుతి విద్యానికేతన్ పాఠశాల ప్రాంగణంలో మండ సీతారామయ్య ఛారిటిబుల్ ట్రస్ట్ ఆర్థిక సౌజన్యంతో సుదర్శి మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులచే నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని



నాగాయలంక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లేబాక నాగేశ్వరరావు ప్రారంభించారు. వైద్యులు రోగులకు నేత్ర పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తలశిల రఘుశేఖర్, కనిగంటి నారాయణ నాగేశ్వరరావును దుశ్శాలువాతో సత్కారించారు.

రిక్షా కార్మికులకు టోపులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ బస్టాండ్ సమీపంలో రిక్షాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న రిక్షా కార్మికులకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు రిక్షా టోపులు అందజేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో రిక్షా కార్మికులక టోపులు అందజేసి వీటిని సద్వినియోగం చేసుకోవాలని రిక్షా



పంపిణీచేస్తున్న శ్యామ్‌కిశోర్

కార్మికులు దురలవాట్లకు బానిసలు కాకుండా జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు. పిల్లలను మంచి చదువులు చదివించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. కుటుంబాలను పోషించుకుంటూ గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి వెంకటేశ్వరరావు, సాయి ఫణీంద్ర, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయానికి రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు



8000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి మొక్కు బళ్లను తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

జెవివి ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బిపి వైద్య శిబిరం

ప్రజాశక్తి-తిరువూరు: జనవిజ్ఞానవేదిక(జెవివి) ఆధ్వర్యంలో తిరువూరు నాగార్జున ఉన్నత పాఠశా లలో ఆదివారం నిర్వహించిన షుగర్, బిపి రెగ్యులర్ వైద్య శిబిరానికి.1100 మంది రోగులు హాజరయ్యారు. ఈసం దర్భంగా వైద్యులు మాట్లాడుతూ కేవ లం మందులు వాడటంవల్ల మాత్రమే బి పి, షుగర్ అదుపులో ఉండవని, ఆ హారంలో మార్పులు, శారీరక శ్రమ వంటి వాటి ద్వారానే అదుపులో ఉం చుకోవ చ్చని తెలిపారు. రెండు తెలు గు రాష్ట్రా ల నుండి వచ్చిన 1100 మంది రోగుల కు మూడు నెలలకు సరిపడ మందు లు, ఇన్సులిన్ అంద జేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు వల్లభనేని రవీంద్ర, సత్యతేజ, రాజేశ్వ రి,70 మంది జెవివి వాలంటీర్లు పాల్గొ న్నారు

శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్టుకు అపూర్వ స్పందన



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ప్రపం చ మేధావి, భారతీయ ముద్దుబిడ్డ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరిం చుకొని ఆదివారం పట్టణంలోని జేఆర్సి విద్యాసంస్థల ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ 2022 నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ నియోజకవర్గ స్థాయిలో 23 పాఠశాలలో 450 మంది 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రథమ బహుమతి బి. గాయత్రి, ద్వితీయ బహుమతి భాను కిరణ్ చెగు విద్యాలయం విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 3000 రూపాయలు, మూడో బహుమతి 2000 రూపాయలు మరియు షీల్డ్ మరియు దుశ్యాలువలతో ఘనంగా సత్కరించారు. మరియు 20 మందికి కన్సోలేషన్ తో పాటు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున, ప్రతి స్కూల్ నుండి టాపర్ గా ఉన్న విద్యార్థికి జ్ఞాపకలను కళాశాల ప్రెసిడెంట్ రంగాపురం నరసింహారావు, కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ పి వెంకట రాజీవ్ వీడియో సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె వెంకటేశ్వర్లు, టాలెంట్ టెస్ట్ కో ఆర్డినేటర్ జె ఆర్ సి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కెవిన్ రమేష, విశ్వ భారతి అంబానీ కళాశాల ప్రిన్సిపాల్ జే తిరుపతిరావు సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



ప్రజాశక్తి-వత్సవాయి : మండల పరిధిలోని కంభంపాడు గ్రామంలో సొసైటీ కార్యాలయంలో మాతృభూమి సేవా సొసైటీ, శ్రీ వాసవీ మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరంను జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మెడికల్ క్యాంపులు నిర్వహించటం గొప్ప విషయం అని పేర్కొన్నారు. వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, నంబూరి శ్రీనివాసరావు, ఉయ్యూరి అప్పారావు, చావా శాంతిబాబు, పాల్గొన్నారు.

జెవివి సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్

నేడు తొమ్మిది రాష్ట్రాల్లో, పది విదేశాల్లో 50 వేల మంది సభ్యులు కలిగిన అతి పెద్ద శాస్త్ర విజ్ఞాన సంస్థ జన విజ్ఞాన సంస్థ అని జెవివి జాతీయ ప్రధాన కార్యదర్శి, వ్యవస్థాపకులు జంపా క్రిష్ణకిషోర్ తెలిపారు. జన విజ్ఞాన వేదిక విజయవాడ మహానగరం, ఎన్‌టిఆర్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శనివారం వన్‌టౌన్ కొత్తపేటనలోని కేబియన్ కాలేజీలో కెజే చంద్రరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుతగా అతిథులను, ప్రసంగీకులను జెవివి విజయవాడ కోశాధికారి కాకర్ల మదన్మోహన్ ఆహ్వానించారు. చంద్రరావు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా జంపా క్రిష్ణకిశోర్ హాజరై, మాట్లాడుతూ భావ సారూప్యత సంస్థలను ఒక చోటుకు చేర్చి, ప్రజల సమస్యల మీద పనిచేస్తున్నదని చెప్పారు. కేబియన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వంగల నారాయణరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాగోలు రమేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవరాజు పాల్గొన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీ, విజయవాడ మహానగర నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నవజీవన్ బాలభవన్ ఉచిత వైద్య శిబిరం



ప్రజాశక్తి-విజయవాడ : నవజీవన్ బాల భవన్, వరుణ్ గ్రూప్ వరుణ్ హెల్త్ సెంటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పడమట లోని, రెల్లీస్ కాలనీ అంగన్ వాడి సెంటర్ లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ ఉచిత ఆరోగ్య శిబిరానికి ఆపూర్వ స్పందన వచ్చిందన్నారు. ప్రస్తుత కాలంలో బిపి, షుగర్ లాంటి వ్యాధులు వస్తున్నాయని, మనకు తెలియ కుండానే మన ఆరోగ్యాన్ని మనమే మన ఆహారపు అలవాట్ల వలల్ల పాడుచేసుకుంటున్నా మన్నారు. పేద వారికి ఇలాంటి వ్యాధులపై సరైన అవగాహన లేకపోవడంతో జీవితాంతం మందులకు ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల వారు అనారోగ్య భారిన పడుతున్నారన్నారు. అందుకోసమే ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని వరుణ్ గ్రూప్ వరుణ్ హెల్త్ సెంటర్ వారి సహకారం తో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరానికి వచ్చిన 121 మందికి వైద్యం చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరుణ్ హెల్త్ సెంటర్ ఇంచార్జి దుర్గా ప్రసాద్, వరుణ్ గ్రూప్ వరుణ్ హెల్త్ సెంటర్ డాక్టర్ రాజా రత్నం, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ జె ఆంజనేయులు, బి రమేష్, జె వాణి, డి శ్రీవల్లి, ఇన్ ఫార్మరీ సిబ్బంది సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అందుబాట్లో ప్లాటినం ఇవారా ఆభరణాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రానున్న పండుగలు, వివాహాలు సందర్భంగా ప్రత్యేకంగా ప్లాటినమ్ ఇవారా ఆభరణాలను అందిస్తున్నట్లు ప్లాటినమ్ ఇవారా షోరూమ్ ప్రతినిధి ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనూతన కలెక్షన్స్‌లో విస్తృతమైన డిజైన్లు ఉన్నాయన్నారు. వీటిలో ఆకర్షణీయమైన నెక్లెస్‌లు, ఆకట్టుకునే మణికట్టు ఆభరణాలు మొదలు సంక్లిష్టమైన డిజైన్లతో కూడిన చెవి రింగులు, సొగసైన రింగులు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరికీ వారికి నచ్చిన విధంగా డిజైన్లను అందించేందుకు ప్లాటినమ్ ఆభరణాలు పెద్ద సంఖ్యలో ఆభరణాలను తీసుకువచ్చినట్లు తెలిపారు.

4వ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

ఆల్ ఆంధ్రప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి ఏపీ ఎన్జీవో పశ్చిమ కృష్ణాజిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ ప్రకటించారు. గాంధీనగర్ ఎన్జీవో హెూం జరిగిన ఎన్నికల ప్రక్రియలో గోపాలకృష్ణ.. ఎన్ చంద్రశేఖర్ ప్యానెల్కు సంబంధిం చిన 13 మంది సభ్యులు నామినేషన్ వేయటం వలన 13 పోస్టులకు గాను 13 మందిని ఎన్నికైనట్లు విద్యాసాగర్ ప్రకటించారు. ఎన్నికలు ఫలితాలు ప్రకటించిన తర్వాత 13 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేసిన నాలుగో తరగతి ఉద్యోగుల సమక్షంలో ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మూడు సంవత్సరాల పాటు ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గం పదవీకాలం ఉంటుందని ఎన్నికల అధికారి తెలియజేశారు. ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారిగా ఏపీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్, ఎన్నికల పరిశీలకులుగా ఎన్జీవో సంఘ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ నాయుడు గారు పాల్గొన్నారు. అంతకుముందు స్థానిక అలంకార థియేటర్ నుంచి పలు జిల్లాల నుంచి విచ్చేసిన ఉద్యోగులు శ్రీ గోపాలకష్ణ చంద్రశేఖర్ ప్యానల్ కు మద్దతుగా ఊరేగింపు జరిపి నామినేషన్ను దాఖలు చేశారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా గోపాలకష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎన్ చంద్రశేఖర్, సహాధ్యక్షులుగా బి వెంకటేశ్వర్లు కోశాధికారిగా ఎస్ కాశయ్య, కార్యనిర్వహక కార్యదర్శిగా డి గౌరీ నాయుడు, గోరువాధ్యక్షులుగా జి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వై శ్రీనివాసరావు, పి శంకర్రావు, బి కాటమయ్య, కే శ్రీనివాసరావులు జాయింట్ సెక్రటరీలుగా ఎన్ సత్తిబాబు, ఎన్ ఎల్లయ్య, పబ్లిసిటీ కార్యదర్శిగా కేఎం మాణిక్యాలరావు ఎన్నికయ్యారు.



చీరలను పంపిణీచేస్తున్న కేశినేని శివనాథ్

చీరల పంపిణీ చేసిన కేశినేని శివనాథ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈనెల 25వ తేదీన క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సారథ్యంతో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. భవానీపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలో కామా దేవరాజు ఆధ్వర్యంలో క్రీస్తు మందిరంలో ఫాస్టర్ సెబాస్టియన్‌తో కలసి, 48వ డివిజన్‌లో అధ్యక్షులు పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో యేసు ఆరాధన మందిరంలో పాస్టర్ బెల్లహం అధ్యక్షతన, బుదాల నంద కుమారి ఆధ్వర్యంలో రాయల్ హోటల్ సెంటర్ వద్ద సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ పాస్టర్ మెండూరి బాబూరావు అధ్యక్షతన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కేశినేని శివనాథ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, తెలుగుదేశం నాయకులు కాండ్రేగుల రవీంద్ర, ఉమ్మడి వెంకటేశ్వరరావు, సాదర బోయిన ఏడుకొండలు, గణప రాము, ఈగల సాంబ , సునీత, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మోంట్‌ఫోర్ట్ స్పోర్ట్స్

- ఎన్‌ఎస్‌ఎం స్కూల్ విద్యార్థుల ప్రతిభ





ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఎన్‌ఎస్‌ఎం పబ్లిక్ స్కూల్‌లో జరుగుతున్న మోంట్‌ఫోర్ట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఆదివారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా రాణించవచ్చని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్ప రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీలు విద్యార్థులకు ఆనందాన్ని, ఉత్తేజాన్ని, కలిగించాయని తెలిపారు. వీటిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పోటీల విజేతల వివరాలను ప్రకటించారు. బాస్కెట్‌బాల్ బాలుర విభాగంలో డిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం సాధించగా వి.పి సిద్దార్ధ పబ్లిక్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. బాలికల విభాగంలో డిల్లీ పబ్లిక్ స్కూల్ విజేతగా నిలవగా, యన్‌ఎస్‌ఎం పబ్లిక్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. వాలీబాల్‌లో బాలుర విభాగంలో మోంట్‌ఫోర్ట్ స్కూల్ ప్రథమ స్థానం, వియస్ సెయింట్ జాన్స్ స్కూల్ ద్వితీయ స్థానం సాధించాయి. టేబుల్ టెన్నిస్ బాలుర విభాగంలో యన్‌ఎస్‌యం పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం, వి.పి. సిద్దార్ధ పబ్లిక్ స్కూల్ ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో యన్‌ఎస్‌ఎం పబ్లిక్ స్కూల్ విజేతగా నిలిచింది. బ్యాడ్మింటన్‌లో బాలికల విభాగంలో ఎన్‌ఎస్‌ఎం పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం సాధించగా వి.పి. సిద్దార్ధ స్కూల్ ద్వితీయ స్థానం సాధించి అనంతరం అథ్లెటిక్స్ పోటీలలో విజేతలకు బహుమతనులను అందచేశారు.